**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189


# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 175 | volume: 1, Issue:175 | శుక్రవారం 23 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## దావోస్ చర్చలకు హైదరాబాద్ ఫాలోఅప్: ప్రపంచ ఆర్థిక వేదికకు తెలంగాణ ప్రతిపాదన



**దావోస్:** ప్రతి ఏడాది దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సు అనంతరం, దానికి అనుసరణగా హైదరాబాద్‌లో జూలై లేదా ఆగస్టు నెలల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో జరిగిన సమావేశంలో, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఈ ప్రతిపాదనను ప్రపంచ ఆర్థిక వేదిక ముందు ఉంచింది. వేగంగా మారుతున్న గ్లోబల్ వ్యాపార వాతావరణంలో జనవరిలో తీసుకునే నిర్ణయాలకు త్వరితగతిన అమలు దిశగా ఇది దోహదపడుతుందని ముఖ్యమంత్రి వివరించారు. సమావేశంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్, రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. ఈ విజన్ పరస్పర సహకారానికి అనుకూలంగా ఉందని ప్రపంచ ఆర్థిక వేదిక ప్రతినిధులు ప్రశంసించారు. అలాగే హైదరాబాద్‌లో బయోఆసియా–2024 సందర్భంగా ప్రారంభించిన సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్–తెలంగాణ పురోగతిపై చర్చ జరిగింది. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాల్లో వేదిక భారత్‌లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ ఇదేనని పేర్కొన్నారు. వ్యూహం, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు తెలంగాణను సుస్థిర అభివృద్ధిలో దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టే దిశగా ముందుకు తీసుకెళ్తాయని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.

## యూరోపియన్ యూనియన్ రాయబారులతో కీలక భేటీ



**న్యూఢిల్లీ:** యూరోపియన్ యూనియన్ దేశాల రాయబారులతో నిర్వహించిన సమావేశంలో ప్రపంచంలో పెరుగుతున్న అస్థిరత, అనిశ్చితి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో అస్థిరతే కొత్త సాధారణంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత్–యూరోపియన్ యూనియన్ సంబంధాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని మంత్రి స్పష్టం చేశారు. బలమైన సరఫరా గొలుసులపై పరస్పర సహకారం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం కల్పించవచ్చని, విపత్తు సహాయక చర్యలు, సముద్ర దోపిడీ నిరోధక కార్యకలాపాలు, అభివృద్ధి ప్రాజెక్టుల వంటి ప్రజాప్రయోజన సేవల ద్వారా అంతర్జాతీయ సమాజానికి భరోసా ఇవ్వవచ్చని తెలిపారు. వాణిజ్యం, వలసల సౌలభ్యం, భద్రతా భాగస్వామ్యం వంటి రంగాల్లో సమన్వయం పెంచడం ద్వారా ప్రపంచ క్రమానికి స్థిరత్వం తీసుకురావచ్చని జైశంకర్ అభిప్రాయపడ్డారు. ఈ దిశగా భారత్ మరియు యూరోపియన్ యూనియన్ కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ భారత్‌కు రానున్న నేపథ్యంలో, ఆ పర్యటన భారత్ ఈయూ సంబంధాలకు మరింత బలం చేకూరుస్తుందని విదేశాంగ మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రారంభం కాకముందే కూలిన వాటర్ ట్యాంక్



**సూరత్:** గుజరాత్ రాష్ట్రం గుజరాత్లోని సూరత్ జిల్లా పరిధిలో 33 గ్రామాలకు రక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన భారీ వాటర్ ట్యాంక్ ప్రారంభం కాకముందే కూలిపోయింది. రూ.21 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పాలకుల అవినీతి, నిర్మాణ లోపాల కారణంగా నేలమట్టమైందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు దాదాపు 9 లక్షల లీటర్ల నీటితో ట్యాంకును నింపినట్లు అధికారులు తెలిపారు. అయితే హఠాత్తుగా మొత్తం నిర్మాణం పేకమేడలా కూలిపోవడంతో నాసిరకం సామగ్రి వాడినట్టు ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ నాణ్యతపై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రమాదంలో ఓ మహిళతో సహా ముగ్గురు కార్మికులు గాయపడగా, వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. వాటర్ ట్యాంక్‌కు ఇంకా ప్రారంభోత్సవం జరగకపోవడం, నివాస గృహాలకు తాగునీటి కనెక్షన్లు ఇవ్వకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## హిమాలయాల సెంటినెల్స్‌తో భేటీ



**హిమాచల్ ప్రదేశ్:** హిమాచల్ ప్రదేశ్‌లోని కఠినమైన పర్వత ప్రాంతాల్లో భారత సైన్యం ఆపరేషనల్ సిద్ధతలను సమీక్షించారు. ఉత్తర భారత్ బాధ్యతలు నిర్వహిస్తున్న డి.జి. మిశ్రా ట్రైపిక్స్ బ్రిగేడ్ సైనికులతో కలిసి పరిశీలన చేపట్టారు. హిమాలయాల ఎత్తైన ప్రాంతాల్లో ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనేలా సైన్యం సిద్ధంగా ఉందని ఈ సమీక్ష స్పష్టం చేసింది. సైనికులతో నేరుగా మాట్లాడిన లెఫ్టినెంట్ జనరల్, వారి దృఢ సంకల్పం, నిరంతర శిక్షణ, వినూత్న ఆలోచనలను ప్రశంసించారు. కఠిన వాతావరణంలోనూ విధి నిర్వహణలో వెనుకడుగు వేయని తీరును అభినందించారు. ఈ శిక్షణ విధానాలు సరిహద్దుల రక్షణలో కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ, యుద్ధ నైపుణ్యాలను మరింత పదునుపెట్టుకున్న ట్రైపిక్స్ బ్రిగేడ్ సైనికులు ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనే సామర్థ్యం కలిగి ఉన్నారని అధికారులు తెలిపారు. ఎత్తైన ప్రాంతాల్లో ఆపరేషన్లకు అవసరమైన లాజిస్టిక్స్, కమ్యూనికేషన్, మానవ వనరుల సిద్ధతపై సమగ్ర సమీక్ష జరిగింది. దేశ రక్షణే లక్ష్యంగా, ఎప్పుడు ఎక్కడైనా స్పందించే స్థాయిలో భారత సైన్యం సిద్ధంగా ఉందని ఈ సందర్భన మరోసారి నిరూపించింది. హిమాలయాల సెంటినెల్స్‌గా పేరుగాంచిన సైనికులు, సరిహద్దుల భద్రతకు అంకితభావంతో ముందుండి నడుస్తున్నారని సైనిక వర్గాలు వెల్లడించాయి.

## హైదరాబాద్ కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై సమీక్ష




**హైదరాబాద్:** హైదరాబాద్ కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై అధ్యక్షత వహించారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా రహదారులు, మౌలిక వసతులు, ప్రజా సేవలకు సంబంధించిన పనులు నిర్దిష్ట గడువులో పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల పనితీరుపై ప్రత్యేకంగా చర్చించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యా ప్రమాణాల మెరుగుదల అంశాలపై అధికారులు నివేదికలు సమర్పించారు. అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరుతున్నాయా అనే అంశాన్ని కూడా సమీక్షించారు. విద్య, వైద్యం రంగాల్లో చేపట్టిన కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, అడిషనల్ కలెక్టర్ జితేందర్ రెడ్డితో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఐఎఫ్ఎంఎక్స్ 2026లో భారత యాంత్రిక దళాల సమన్విత శక్తి ప్రదర్శన



**న్యూఢిల్లీ:** సమగ్ర ఫైర్ పవర్ & మానోవర్ వ్యాయామం ఐఎఫ్ఎంఎక్స్–2026 భారత యాంత్రిక దళాల యుద్ధ సామర్థ్యం, ఆపరేషనల్ సమన్వయాన్ని ఘనంగా ప్రదర్శించింది. ఈ వ్యాయామం భారత సైన్యం ఆధ్వర్యంలో, ఆర్మర్డ్ కార్ప్స్ సెంటర్ & స్కూల్, మెకనైజ్డ్ ఇన్ఫెంట్రీ సెంటర్ & స్కూల్ సంయుక్తంగా నిర్వహించారు. నెట్‌వర్క్‌డ్ యుద్ధభూమిలో మానవ యంత్ర సమన్వయం ఎలా పనిచేస్తుందో ఈ వ్యాయామం స్పష్టంగా చూపింది. ట్యాంకుల వేగవంతమైన దాడి సామర్థ్యం, బీఎంపీ 2 వేదికల బహుముఖ వినియోగం, ఆధునిక డ్రోన్లు మరియు వైమానిక వనరుల సమగ్ర వినియోగం ద్వారా బహుళ రంగ ఆపరేషన్లకు సైన్యం సిద్ధంగా ఉందని నిరూపించింది. వ్యాయామానికి డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్, డిఫెన్స్ సర్వీసెస్ టెక్నికల్ స్టాఫ్ కాలేజ్ అధికారులతో పాటు నేపాల్ సైన్యం కమాండ్ అండ్ స్టాఫ్ కోర్సు అధికారుల పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఇది వృత్తిపరమైన సైనిక మార్పిడికి, భవిష్యత్ నాయకత్వాన్ని బలోపేతం చేసే పంచుకునే అభ్యాసానికి దోహదపడిందని అధికారులు తెలిపారు. ఐఎఫ్ఎంఎక్స్–2026 ద్వారా సమగ్ర, బహుళ రంగ యుద్ధాలకు భారత యాంత్రిక దళాలు ఎప్పుడూ సిద్ధమేనని మరోసారి రుజువైందని సైనిక వర్గాలు వెల్లడించాయి.

# బాల్ ఠాక్రే అడుగుజాడల్లో నడవాలి...

**-నేటి యువత విదేశీ మత్తు పదార్థాలకు అలవాటు కావద్దు...**
**-శివ సేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 22** దేశం కోసం , దేశ అభివృద్ధి కోసం , బాలసాహెబ్ బాల్ ఠాక్రే అడుగుజాడల్లో నడవాలని , దేశ భవిష్యత్తు దేశంలోని యువతీ యువకుల చేతుల్లో ఉందని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజు బాల్ ఠాక్రే 99వ జయంతిని పురస్కరించుకొని 3 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు కళశాలల యువతీ యువకుల చేత ప్రమాణం..ప్రతిజ్ఞ చేయించి మాట్లాడుతూ నేడు యువత చెడు దారులలో పోతున్నారని మత్తు పదార్థాలకు బానిసలవుతున్నరని డ్రగ్స్ విదేశీ సంస్కృతిని అలవాటు చేసుకోవద్దని దేశ భక్తులుగా , దేశానికి శాస్త్రవేత్తలుగా , సైనికులుగా , దేశ రక్షకులుగా తయారు కావాలని దేశ ద్రోహులకు బుద్ధి చెప్పే విధంగా బాల్ ఠాక్రే ను ఆదర్శంగా తీసుకోవాలని పూస శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఈనెల 23వ తేదిన పారిశుధ్య కార్మికులకు బట్టల పంపిణి చేయబోతున్నామని అన్నారు. థాక్రే 99వ జయంతి వేడుకలు జిల్లాలోని అన్ని కేంద్రాలలో జరపాలని పూస శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుంగిపట్ల కొండల్ రెడ్డి , నాయకులు స్వామి , శేఖర్ , నవత , స్వప్న , గీత , మంజుల , తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ అభినందన సభ



**చందుర్తి, జనవరి 22,మన వార్త.** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఇటివల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఆత్మీయ అభినందన సభను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యెలిగేటి శ్రీలత, ఉపాధ్యాయ బృంధం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు యెలిగేటి శ్రీలత మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గ సభ్యులు పాఠశాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించగలరని, గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చొరవ చూపించాలని, విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షహనాజ్ సమీర్ మాట్లాడుతూ,పాఠశాలకు మా వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తామని తెలియజేశారు. మా పిల్లల్ని ఇదే పాఠశాలలో చేర్పించామని రానున్న రోజుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షహనాజ్ సమీర్, ఉపసర్పంచ్ గంట మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరబండ సాయి, పంచాయతీ కార్యదర్శి మారుతి,వార్డు సభ్యులు గద్దరాసి రాజు,ఓల్లం లావణ్య, తిరుపతి, గొల్లపల్లి నారాయణ,పల్లి ప్రశాంత్,చక్రాల మంగ, అమర బండ రమ్యశ్రీ జలంధర్,టేకుమల్ల రేణుక, ముద్దాల ప్రవీణ్, చింతం రాధా శంకర్,ఉపాధ్యాయులు ఎడ్ల కిషన్, పాము వెంకటేశ్వర్లు, గుడిపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మెగా రెడ్డి భరోసా -5వేలు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు.జనవరి 22 ( మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలం శాఖాపూర్.వై గ్రామానికి.చెందిన జీలం బిసమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు కావాలి గోవిందు నాయుడు నూతన సర్పంచు కెవెన్ నికిత.వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా మెగా రెడ్డి భరోసాగా మృతురాలికుటుంబానికి 5వేలఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జక్కుల శ్రీనివాసులు. ఉపసర్పంచ్ పెండం తిరుపతి. మన్నెం నాయుడు.తెలుగు ఉషాను. శ్రవణ్ కుమార్.సంధ్య కేశవులు. రమేష్ రాముడు. శంకర్. తదితరులుపాల్గొన్నారు

## రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మధిర మున్సిపాలిటీ అభివృద్ధి వెనుకబడింది


**-మాజీ జడ్పీ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు...**

**మధిర, జనవరి( మన వార్త):** కేసీఆర్ పదేళ్ల పాలనలో పరుగులు పెట్టిన మధిర మున్సిపాలిటీ అభివృద్ధి



రెండేళ్ళ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనుకబడిందని మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అన్నారు. మధిర పట్టణం లోని 17, 18 వార్డుల్లో జరిగిన మార్నింగ్ వాక్ లో పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వివరాలతో కూడిన ఆరు గ్యారంటీల కార్డును అందించి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా కాంగ్రెస్ చేసింది ఏమి లేదన్నారు. అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం లో నిధులు మంజూరు అయినా వాటికే నేడు భట్టి విక్రమార్క హడావుడిగా ఎన్నికల ముందు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని తెలిపారు. హస్తం నేతలు ఎన్ని నాటక ప్రదర్శనలు చేసినా మధిర ప్రజలు వారికి మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మధిర అంటే కేవలం ఓట్ల కోసమే అన్నట్లు ఎప్పుడు ఎన్నికలు ఉన్నా టూరిస్ట్ లాగా భట్టి పర్యటనలు ఉంటాయని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని వార్డుల్లో పర్యటిస్తుంటే ప్రజల నుండి బిఆర్ఎస్ పట్ల మంచి ఆదరణ లభిస్తుందని మళ్లీ ప్రజలు స్పష్టంగా కేసీఆర్ పాలన కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్రికలు మానవ శాస్త్రీయ అభివృద్ధికి కృషి చెయ్యాలి




**– కె రాజేందర్ రెడ్డి ఎస్ఐ...**

**జహీరాబాద్, జనవరి 22 (మన వార్త):** వార్త పత్రికలు మానవ శాస్త్రీయ అభివృద్ధికి కృషి చెయ్యాలని చిరాగ్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మనవార్త దిన పత్రిక క్యాలెండర్ ను ఆ పత్రిక స్థానిక విలేకరి టి అశోక్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, అసాంఘిక కార్యక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని, మూఢనమ్మకాల బారిన పడి, ఆర్థికంగా, ఆరోగ్యంగా ప్రజలు నష్టపోకుండా, యువత సైబర్ నేరాల నుండి, మత్తుపానియాల నుండి దూరంగా ఉండేలా విలేకరులు తమ పత్రికలలో కథనాలు ప్రచురించాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజల అవసరాలను, పాలకుల బాధ్యతలను ఎప్పటికప్పుడు గుర్తు చేయడం అభినందనీయమని ఎస్ఐ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చందుకుమార్, శ్రీనివాస్, మహేందర్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మెదక్ ఎమ్మెల్యే...



**చిన్న శంకరంపేట జనవరి 22 ( మన వార్త ప్రతినిధి)** పేదోడి సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ప్రతి గ్రామంలో పేదవారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, పేదోడు సైతం సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పథకం ద్వారా ఉచితంగా బియ్యం అందించడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనశీపల్లి రోహిత్ అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తోపాటు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చినటువంటి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఆయన చేతుల మీదుగా చెక్కులను అందజేశారు, మండలంలోని 46 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులతో పాటు 28 మంది లబ్ధిదారులకు వివిధ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలలో మెదక్ నియోజకవర్గ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఏ గ్రామంలో కూడా పేదవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రెండు సంవత్సరాలలో ప్రతి గ్రామానికి పేదోడి సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మించుకునేందుకు నిధులు కూడా విడుదల చేయడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మదనపల్లి రోహిత్ అన్నారు రామాయంపేట మండల కేంద్రంలో 200 కోట్ల నిధులు వెచ్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు, మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ముందుకు సాగుతున్నామని పది సంవత్సరాల పాలనలో మాజీ ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా ఏడుపాయల దుర్గామాతను దర్శించుకోలేదని మెదక్ చర్చి కూడా రాలేకపోయాడని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే మెదక్ చర్చి తో పాటు ఏడుపాయల దుర్గామాత అమ్మవారిని దర్శనం చేసుకొని అభివృద్ధి కోసం 35 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటయ్యాక 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాలతి డిప్యూటీ తహసిల్దార్ ప్రభుదాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సర్పంచులు మోహన్ నాయక్, పుల్లారావు, ప్రవీణ్ కుమార్, సంతోషా నవీన్ కుమార్, సునీత యాదగిరి, అశోక్ నాయక్, నాయకులు మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, యాదవరావు, రాజిరెడ్డి, మనోజ్ కుమార్,గడిల సుధాకర్, తిగుళ్ల బిక్షపతి,శివకుమార్, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్ రెడ్డి,రాజ్ కుమార్ గౌడ్, తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి గణేష్ నగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ జితేందర్ నాథ్



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 22 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసీ పరిధిలోని మచ్చబొల్లారం డివిజన్ 133లోని శక్తి గణేష్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. వరాహి ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు, అలాగే కాలనీలోని అంతర్గత లైన్లలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను 43.5 లక్షల అంచనా వ్యయంతో ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టినట్లు డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ తెలిపారు. ఈ రోడ్డు పనులు కాలనీ వాసులు, ఆర్‌డబ్ల్యుఏ సభ్యులు మరియు వరాహి ఆలయ కమిటీ విజ్ఞప్తుల మేరకు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. గత రెండు సంవత్సరాలుగా వరాహి ఆలయానికి విశేష ప్రాధాన్యం పెరిగిందని, నిత్యం భారీ సంఖ్యలో భక్తులు, సందర్శకులు, అలాగే వీఐపీలు తరలివస్తున్న నేపథ్యంలో ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకల కోసం ఈ అభివృద్ధి పనులు అత్యంత అవసరమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, శక్తి గణేష్ నగర్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. భక్తుల రద్దీతో పాటు వాహనాల రాకపోకలు పెరిగాయి. అందుకే ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన సీసీ రోడ్లు నిర్మిస్తున్నాం. అభివృద్ధే మా లక్ష్యం. ప్రజల అవసరాలే మా ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఏ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డితో పాటు వంశీధర్ రావు, శ్రీధర్ రావు, శైలేందర్ రావు, శ్రీనివాస్ రావు, రాకేష్, విజయ్, నరసింహ రెడ్డి, దాస్, లక్ష్మా రెడ్డి, సతీష్ తదితరులు హాజరై అభివృద్ధి పనులకు సహకరిస్తున్న కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సంపత్ యాదవ్, కొండల్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, దేవా, స్వామి, రాము, సురేందర్, వెంకటేష్ గౌడ్, విష్ణు, కొండయ్య, భీమ్, నర్సింగ్, రఘు, రాజు తదితరులు పాల్గొని అభివృద్ధి పనులకు తమ మద్దతు తెలిపారు. కాలనీ అభివృద్ధికి సంబంధించి భవిష్యత్తులో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో మచ్చబొల్లారం డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.

## ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొమురయ్యకు సన్మానం చేసిన జీపి పాలకవర్గం




**చందుర్తి, జనవరి 22,మన వార్త.** చందుర్తి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జోగాపూర్ వాస్తవ్యులు మ్యాకల కొమురయ్య ను గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ షహనాజ్ సమీర్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివని,ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివని, ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి పోరాడుతున్నారని కొనియాడారు. ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజానికి వీరు చేస్తున్న సేవలను అందరూ అభినందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షహనాజ్ సమీర్ ,ఉప సర్పంచ్ గంట మల్లేశం ,వార్డ్ సభ్యులు పల్లి ప్రశాంత్. అమరబండ జలెందర్. గ్రామ కార్యదర్శి కే. మారుతీ, గ్రామస్తులు మరుపాక సతీష్. చింతం శెంకర్. టేకుమల ఎల్లయ్య. మామిడి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్టిట్యూడ్ హైస్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

**ఎల్కతుర్తి, జనవరి 22 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆల్టిట్యూడ్ హైస్కూల్‌లో స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా



ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల క్రీడా ప్రదర్శనలు, వ్యాయామ విన్యాసాలు, పాటలతో అలరించారు. క్రీడా మైదానంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ స్పోర్ట్స్ మీట్ మూడు రోజుల పాటు కొనసాగనుందని, ఈ సందర్భంగా అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, లాంగ్ జంప్, షార్ట్ పుట్ తదితర వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. క్రీడల వల్ల పిల్లలకు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. గెలుపోటములు సహజమేనని, అయితే పోటీతత్వం పెరగడం ద్వారా విద్యార్థులు జీవితంలో ముందుకు సాగేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, లావణ్య, శ్వేత, మమత, సురేష్, ఆశా బేగం, కిషోర్, కృష్ణ, కవిత, గీత, స్వప్న, శ్రావణి, కావ్య, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ ప్లాంట్ లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్



**ఎల్కతుర్తి జనవరి 22 మనవార్త ప్రతినిధి** మండలంలోని సూరారం శివారులో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌లో స్థానిక యువతి యువకులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షులు మంతూర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల కేంద్రంలో రిలయన్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ స్థాపించడం హర్షణీయమైన విషయమేనని అన్నారు. అయితే ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న స్థానిక యువతను విస్మరించకూడదని స్పష్టం చేశారు. వారి విద్యార్హతలు నైపుణ్యాలను బట్టి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కంపెనీ యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని కంపెనీ యాజమాన్యంతో చర్చించి స్థానిక మండలానికి చెందిన యువతి యువకులకే ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేలా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే పరిశ్రమల స్థాపనకు ప్రజల మద్దతు మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**ఎల్కతుర్తి జనవరి 22 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్ అధ్యక్షతన గురువారం గ్రామానికి చెందిన తంగేళ్ల సారయ్య కు అత్యవసర చికిత్స కోసం సీఎం సహాయనిధి మంజూరైన 39వేల రూపాయల చెక్కును రబ్ధిదారునికి విలువైన చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,పేదలు, నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల కష్టాలకు ఎల్లప్పుడూ అండగా ఉ ంటుందని చెప్పారు.అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని మండలంలోని అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్,మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి,రావుల రమేష్, మాజీ ఉపసర్పంచ్ ముచ్చ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రావుల లక్ష్మణ్, రావుల వీరయ్య,కుక్కల ఓదెలు, ఆరేపల్లి ప్రభాకర్, ఘనబోయిన తిరుపతి, స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# 20 వ వార్డ్ లో ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ జండా ఆవిష్కరణ



**గజ్వేల్ జనవరి 22 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 20 వ వార్డ్ లో మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఇంచార్జ్ మంద బాలరెడ్డి, రాందాస్ గౌడ్,మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు, అనంతరం అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ,వార్డు విభజనలో భాగంగా 12వ వార్డు, 20 వ వార్డ్ కలిశాయని ఈసారి 20 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 16వ వార్డులో ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణ



**గజ్వేల్, జనవరి 22 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. వార్డు అధ్యక్షులు కుమ్మరి పోశయ్య మరియు మహంకాళి నరేష్ ఆధ్వర్యంలో పాత కూరగాయల మార్కెట్ మరియు అంగడిపేట హనుమాన్ దేవాలయం సమీపంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీయోద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మున్సిపాలిటీతో పాటు తెలంగాణ రాష్ట్రం మొత్తం కేసీఆర్ హయాంలోనే కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలు, 420 హామీలను పక్కనపెట్టి ప్రజలను మభ్యపెడుతుందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీల్లోనూ బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా

# నాగిరెడ్డి కాలనీలో వర్షపు నీటి నిల్వకు శాశ్వత పరిష్కారం

**క్యాచ్‌పిట్లు, చిన్న డ్రైయిన్ నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి...**



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 22 మన వార్త:** వర్షాకాలంలో నాగిరెడ్డి కాలనీలోని ఒక లేన్‌లో తరచూ వర్షపు నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు చిన్న డ్రైయిన్‌తో పాటు క్యాచ్‌పిట్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించగా, నిరంతర అనుసరణ, పట్టుదలతో చేసిన ప్రయత్నాల ఫలితంగా ఈ పనులకు అవసరమైన నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో నాగిరెడ్డి కాలనీలో జరుగుతున్న క్యాచ్‌పిట్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. అధికారులతో కలిసి పనుల తనిఖీ ఈ పనులు పూర్తయితే ప్రతి వర్షాకాలంలో ఎదురయ్యే నీటి నిల్వ సమస్య నుంచి కాలనీవాసులకు శాశ్వత ఉపశమనం లభిస్తుందని కార్పొరేటర్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని పేర్కొంటూ, ఇలాంటి చిన్నచిన్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించే దిశగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజాప్రతినిధి స్పందనకు హర్షం నాగిరెడ్డి కాలనీ వాసులు కార్పొరేటర్ స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నాళ్లుగానో ఎదురవుతున్న సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడటంపై ఆనందం వ్యక్తం చేస్తూ, పనులు త్వరగా పూర్తయ్యేలా అధికారులు సహకరించాలని కోరారు.

# 2వ వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం



**గజ్వేల్, జనవరి 22 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో భారత్ రాష్ట్ర సమితి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయకులు బెండ మధు, మాజీ కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి, నరేష్ గౌడ్ హాజరయ్యారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, వార్డు ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్ బాలయ్య నగర్ కాలనీవాసుల ఆగ్రహం

**-ప్రభుత్వ కార్యాలయాలు వెంటనే తరలించాలి : సీఎం రేవంత్ రెడ్డికి వినతి...**




**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 22 మన వార్త :** పిల్లల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఆటస్థలాన్ని కాపాడుకోవాలని ఫాదర్ బాలయ్య నగర్ కాలనీవాసులు కదం తొక్కారు. పిల్లల కోసం ప్రత్యేకంగా కేటాయించిన ఆటస్థలంలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయకూడదని డిమాండ్ చేస్తూ అల్వాల్ పరిధిలోని ఫాదర్ బాలయ్య నగర్‌లో కాలనీవాసులు భారీ ధర్నా నిర్వహించారు. కాలనీ మహిళలు, వృద్ధులు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఈ నిరసనలో పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కాలనీవాసులు ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పిల్లల ఆటస్థలం అధికారుల కార్యాలయం కాదు","పార్కును కాపాడండి", "ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భూముల్లోనే ఏర్పాటు చేయాలి భవిష్యత్ తరాల హక్కులను కాపాడాలి" అంటూ నినాదాలతో పరిసర ప్రాంతమంతా మార్మోగింది. గతంలో ఎమ్మార్వో కార్యాలయ ఏర్పాటుడ కోర్టు మెట్లెక్కిన కాలనీవాసులు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, కాలనీకి కేటాయించిన పిల్లల ఆటస్థలంలో గతంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని తెలిపారు. అప్పట్లోనే ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన తాము న్యాయపోరాటానికి దిగామని, ఈ అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో కొనసాగుతోందని చెప్పారు. కోర్టులో కేసు నడుస్తున్న తరుణంలోనే, ఇప్పుడు అదే స్థలంలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే సమాచారం తమను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కోర్టు ప్రక్రియలను కూడా తృణీకరించినట్టేనని వారు ఆరోపించారు. పిల్లలు ఎక్కడ ఆడుకోవాలి?"కాలనీవాసుల ఆవేదన పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఆటస్థలాలు ఎంత కీలకమో గుర్తు చేస్తూ కాలనీవాసులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాలనీవాసులు వినతి చేశారు. ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వానికి చెందిన ఇతర ఖాళీ స్థలాల్లోనే ఏర్పాటు చేయాలి. పిల్లల ఆటస్థలాలను కాపాడాలి. ఫాదర్ బాలయ్య నగర్‌లోని ఆటస్థలం నుంచి వెంటనే ప్రభుత్వ కార్యాలయాలను తరలించాలి. అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరిక పిల్లల హక్కులు, భవిష్యత్ తరాల అవసరాల కోసం ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని కాలనీవాసులు స్పష్టం చేశారు. అవసరమైతే మళ్లీ న్యాయపోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్ణయం మారే వరకు పోరాటం ఆగదని, ఆటస్థలాన్ని కాపాడుకునే వరకూ తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టంగా తెలిపారు

# గజ్వేల్‌లో ఎగిరిన గులాబీ జెండా

**మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం....**

**మాజీ ఎఫ్డిసి చైర్మన్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి....**

**గజ్వేల్, జనవరి 22 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో వార్డు అధ్యక్షుడు పిట్ల కుమార్



ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇంచార్జ్ మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ చైర్మన్ పీఠాన్ని మరోసారి బిఆర్ఎస్ కైవసం చేసుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధి కేవలం కేసీఆర్ హయాంలోనే సాధ్యమైందని, ఈ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడిచినా, రాష్ట్రంలో

# పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారిని



**శంకరపట్నం:జనవరి22(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను మండల ప్రత్యేక అధికారిని భాగ్యలక్ష్మి గురువారం సందర్శించారు. మండలంలోని ఎరడపల్లి,కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మరియు కేశవపట్నం మోడల్ స్కూల్,కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. తరగతి గదిలో డిజిటల్ క్లాస్ బోధనను పరిశీలించారు. ఎస్సెస్సీలో ఉ త్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉ పాధ్యాయులకు సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,సూపరిండెంట్ రాఘవేంద్ర రెడ్డి,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# కౌకూర్ లో మౌలిక వసతులపై అధికారుల స్థల పరిశీలన



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జనవరి 22 మన వార్త:** కౌకూర్ పరిధిలోని పలు కాలనీల్లో మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగులు పడ్డాయి. స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు,హెచ్‌ఎమ్‌డబ్ల్యుఎస్‌ఎస్‌బీ (హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) అధికారులు సంబంధిత ప్రాంతాల్లో విస్తృత స్థల పరిశీలన చేపట్టారు హెచ్‌ఎమ్‌డబ్ల్యుఎస్‌ఎస్‌బీ మేనేజర్ మల్లికార్జున మరియు శ్రీకాంత్ లు కౌకూర్ పరిధిలోని మల్లికార్జున నెంబర్‌హుడ్ కాలనీలో నీటి పైప్‌లైన్ పనుల ప్రతిపాదన కోసం క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. కాలనీలో త్రాగునీటి సరఫరా సమస్యలు, పైప్‌లైన్ మార్గాలు, అవసరమైన సాంకేతిక అంశాలపై స్థానికులతో చర్చించారు. కిండి బస్తీలో డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక పరిశీలన అదేవిధంగా, కౌకూర్ లోని కిండి బస్తీ ప్రాంతంలో హనుమాన్ ఆలయం నుంచి పోచమ్మ ఆలయం వరకు కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యలపై కూడా అధికారులు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారు. డ్రైనేజీ లైన్ల పరిస్థితి, వర్షాకాలంలో మురుగు నీటి నిల్వ, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి. త్వరలో పరిష్కార చర్యలు ఈ పరిశీలన అనంతరం, నీటి పైప్‌లైన్ పనులు మరియు డ్రైనేజీ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరలోనే పనులు ప్రారంభించే అవకాశముందని అధికారులు వెల్లడించారు. దీని ద్వారా కౌకూర్ పరిధిలోని కాలనీల్లో నివసిస్తున్న ప్రజలకు దీర్ఘకాలిక ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రామచంద్రాపురం కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 22 మన వార్త :** రామచంద్రాపురం కాలనీ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ వాసులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజల తరఫున కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కూడా సమావేశంలో పాల్గొని సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలోని శ్మశాన వాటికకు కనీస మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ సభ్యులు వివరించారు. శ్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపట్టి తగిన సదుపాయాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా కాలనీలో ఉన్న పార్కులో ప్రజలకు ఉపయోగపడే విధంగా టూల్ రూమ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్కు నిర్వహణలో ఉపయోగించే సామగ్రి భద్రపరచడానికి టూల్ రూమ్ అత్యవసరమని వారు పేర్కొన్నారు. అలాగే కాలనీలో పలు రహదారులు దెబ్బతిని ఉండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండి రాకపోకలకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. ఈ సమస్యలకు పరిష్కారంగా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. కాలనీ వాసుల వినతులను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారులను వెంటనే పిలిపించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రామచంద్రాపురం కాలనీ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్య క్రమంలో చేపట్టి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు నారాయణ, పాల్, శ్రీను, రాజు, ప్రేమ్, సాజిద్ తదితరులు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కాలనీ అభివృద్ధికి ఎమ్మెల్యే స్పందించిన తీరు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇటు క్రీడలు అటు సీసీ కెమెరాలు



**-నిత్యం జనంలో కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి...**

**శంకరపట్నం:జనవరి22(మనవార్త ప్రతినిధి)** యువత,విద్యార్థులు పెడదారి పట్టకుండా సన్మార్గంలో నడిచేందుకు యువతను క్రీడలపై మక్కువ పెంచేందుకు ఇటీవల కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి శంకరపట్నం మండల కేంద్రమైన కేశవపట్నంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించారు.ఈ ప్రోగ్రాం కు స్వయంగా జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ను ఆహ్వానించి క్రీడల పట్ల యువతకు అవగాహన కల్పించారు.క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు మెమొంటోలతో పాటు బహుమతులను అందజేశారు.యువత మత్తు పదార్థాలకు లోను కాకుండా చదువుతోపాటు క్రీడల్లో మక్కువ పెంచేందుకు తన ప్రయత్నంగా వాలీబాల్ క్రీడలు నిర్వహించారు.ఈనెల 26న ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించనున్నారు.గ్రామాల్లో నేరాల నియంత్రణకు కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. దొంగతనాల నివారణ కోసం ప్రజా ప్రతినిధుల సహకారంతో ఇటీవల మొలంగూర్ గ్రామంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి,రూరల్ సీఐ పులి వెంకట్ తో కలిసి ఎస్సై శేఖర్ రెడ్డి సీసీ కెమెరాలు ప్రారంభించారు.అంతకుముందు వాహన ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి సర్పంచ్,ఉపసర్పంచ్ లతో మోటార్ సైకిల్ ర్యాలీని ఓ ప్రైవేట్ పాఠశాల ప్రాంగణం నుండి వంకాయగూడెంలోని ఓ ఫంక్షన్ హాల్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్వయంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి,రూరల్ సీఐ పులి వెంకట్,ఎస్సై శేఖర్ రెడ్డి ప్రజా ప్రతినిధులతో కలిసి హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వం చేపట్టిన రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు.మత్తు పదార్థాలకు విద్యార్థులు లోను కాకుండా ఉండేందుకు నార్కోటిక్ డాగ్ తో ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో పాఠశాల ఆవరణలో తనిఖీలు నిర్వహించారు.క్రీడలపట్ల విద్యార్థులు,యువతను ప్రజా ప్రతినిధుల సహకారంతో మండలంలో అవగాహన కల్పిస్తూ ఎస్సై శేఖర్ రెడ్డి మండల ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# ఎరువుల పంపిణీ పత్రం ద్వారా ఎరువుల పంపిణీ...



**రామాయంపేట జనవరి 22( మన వార్త ప్రతినిధి)**పంట వేసిన ప్రతి రైతుకు మరియు తమ విస్తీర్ణం ఆధారంగా ఎరువుల పంపిణీ పాదదర్శకంగా పంపిణీ లక్ష్యంగా ఎరువుల పంపిణీ పత్రాల ద్వారా ఎరువులను యూరియా పంపిణీని రామాయంపేటలో ప్రారంభించారు,ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ మాట్లాడుతూ, "ఇప్పటి నుండి యూరియా కావాల్సిన రైతులు తప్పనిసరిగా ఎరువుల పంపిణీ పత్రం కలిగి ఉండాలని. ఈ పత్రం ద్వారా మాత్రమే ఎరువుల పంపిణీ చేయబడుతుంది" అని తెలిపారు. రైతులు ఎరువుల పంపిణీ పత్రం తీసుకొని, యాసంగి సీజన్‌లో వేసిన పంట విస్తీర్ణం వివరాలు ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌తో పాటు నమోదు చేసుకొని, వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి ద్వారా ధ్రువీకరించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఈ విధానం గురించి అవగాహన కల్పించడం జరిగింది.మరిన్ని వివరాలకు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు

# ఉపాధి హామీతో పచ్చదనానికి బాట..

**-గ్రామ అభివృద్ధి పర్యావరణ పరిరక్షణే లక్ష్యం : సర్పంచ్ మామిడి రాజు...**

**ఇల్లంతకుంట,జనవరి 22 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)లో భాగంగా గ్రామ అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో చేపట్టిన



మొక్కల పెంపకం కార్యక్రమాన్ని సర్పంచ్ మామిడి రాజు గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం కింద గ్రామ పరిధిలో సుమారు 15 వేల మొక్కలను నాటేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ యం.రాజు మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు స్థిరమైన అభివృద్ధిని సాధించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు,సంబంధిత సిబ్బంది సమిష్టిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,ఫీల్డ్ అసిస్టెంట్ కూనబోయిన వేణు,వార్డు సభ్యులు మామిడి సుశీల,చేరాల వంశీ,రాకం సుమన్,అంతటి శ్రీకాంత్,కూనబోయిన ఎల్లవ్వ,మాజీ వార్డు సభ్యులు గడ్డం రమాదేవి,రవీందర్,నాయకులు ఒగ్గు రమేష్,కొట్టె వెంకన్న,అవారు బాలయ్య,ఎర్రోజు రవితేజ,దయ్యాల మహేష్,యువజన సంఘాల నాయకులు గడ్డం మహేందర్,ఎర్రోజు సంతోష్,రాము,ఉపాధి హామీ కూలీలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ...



**-గొల్లపల్లి,వెంకట్రావ్‌పల్లె సర్పంచ్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమం..**

**ఇల్లంతకుంట,జనవరి 22 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్‌లు,షూస్,అబాకస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్),వెంకట్రావ్‌పల్లె సర్పంచ్ చల్ల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సతీష్,ఇరు గ్రామాల ఉపసర్పంచ్‌లు ఓరుపుల లక్ష్మన్, అనగోని అవినాష్,వార్డు సభ్యులు పత్రీ అంజయ్య,ముద్దాల అజయ్,మంద అనిల్,మంద రాజు,ఓరుపుల చంద్రయ్య,ఎద్దు భూమయ్య,చిగుర్ల అనిల్,రడం విజయ్,ఓరుపుల వంశీ,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపహాడ్ లో ఎగిరిన గులాబీ జెండా



**గజ్వేల్ జనవరి 22 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ 8వ వార్డులో వార్డు అధ్యక్షుడు సింగరమైన నాగరాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు ఏళు గడిచినా, రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. కాంగ్రెస్ వైఫల్యాలను గమనిస్తున్న ప్రజలు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు



**మధిర జనవరి 22( మన వార్త)** గ్రామీణ ప్రాంతంలో ప్రతిభా క్రీడాకారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలలో మధిర మండలంలోని మర్లపాడు ఉన్నత పాఠశాలలో వాలీబాల్ క్లస్టర్ స్థాయిలో పోటీలు ప్రారంభించడం ప్రారంభించారు అని మర్లపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి బీమరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ మాజీ సర్పంచ్ సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు చక్కని ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని, చక్కని శరీర సౌష్టవం కలుగుతుంది శారీరకంగా మానసికంగా క్రీడాకారుల బలంగా ఉంటారు రోజు వ్యాయామం చేయడం వల్ల ఎలాంటి రోగాలు దరిచారని,ప్రతిరోజు క్రీడలకు కొంత సమయం కేటాయించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యతో పాటు మానసిక పటుత్వం సాధించవచ్చని పేర్కొన్నారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ నిర్వహించడం చాలా గొప్ప విషయమని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకు మంచి అవకాశం అని, తెలియజేస్తూ క్లస్టర్ స్థాయిలో రాణించిన చిన్నారులు మండల స్థాయిలో కూడా చక్కగా ఆడుతూ జిల్లా స్థాయి కి వెళ్లాలని ఆకాంక్షించారు. క్రీడలు నిర్వహణలో భాగంగా రెండవ రోజు మర్లపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ పోటీల విజేతలు బాలుర సీనియర్స్,జూనియర్స్ విభాగం నందు.. ప్రథమ బహుమతి - జడ్పిహెచ్ఎస్ మర్లపాడు ద్వితీయ బహుమతి - జడ్పిహెచ్ఎస్ మాటూరు బాలికల సీనియర్స్,జూనియర్స్ విభాగం నందు... ప్రథమ బహుమతి - జడ్పిహెచ్ఎస్ మర్లపాడు ద్వితీయ బహుమతి - జడ్.పి.హెచ్.ఎస్ మాటూరు పాఠశాలలు బహుమతులు సాధించడం జరిగిందని, గెలుపొందిన వారికి ఈ నెల 28న మధిరలో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని క్రీడల కార్యదర్శి, మాటూరు ఉన్నత పాఠశాల పిడి బొగ్గుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో , గ్రామ పెద్దలు వి వెంకటేశ్వర్లు, యన కమలాకర్ రావు ఉపసర్పంచ్ యు పకీరారెడ్డి మర్రపాడు గ్రామ పెద్దలు చల్లా లింగారెడ్డి, మాజీ సర్పంచ్ వి నాగిరెడ్డి, ఆర్ రాంబాబు యస్ వెంకట్ రెడ్డి మాటూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీత వీరయ్య, మర్లపాడు పాఠశాల ఉపాధ్యాయ బృందం క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదు....



**-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్...**

**రామయంపేట జనవరి 22 ( మన వార్త ప్రతినిధి )** దేశవ్యాప్తంగా సంవత్సరానికి నాలుగు లక్షల 80వేల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి మూడు నిమిషాలకు ఒకరు మరణించడం జరుగుతుందని, ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ అన్నారు, రామయంపేట మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాస్ ఉత్సవాల్లో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక కాలేజ్ మైదానం నుండి మేహర్ సాయి ఫంక్షన్ హాల్ వరకు హెల్మెట్ ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ లు హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి హెల్మెట్ ప్రాముఖ్యతపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని వారు తెలిపారు. దేశం మొత్తంలో ప్రతి మూడు నిమిషాలకు ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జరుగుతుందని రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం పూర్తిగా రోడ్డున పడుతుందని కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని వాహనాలను జాగ్రత్తగా నడపలని వారన్నారు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని వారు సూచించారు, మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెజవాడ నాగరాజు ఆర్థిక సాయంతో 100 హెల్మెట్లను ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా అందజేశారు హెల్మెట్లను అందజేసిన నాగరాజును జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ లింబాద్రి, ఎంవీఐ వెంకటస్వామి, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, సీఐ రంగా కృష్ణ, నేషనల్ హైవే అథారిటీ DGM బేబీ షాలిని, సర్పంచ్ ల ఫొరం మండల అధ్యక్షుడు మానేగళ్ల రామకిష్టయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సరాఫ్ యాదగిరి, మాజీ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేమే యాదగిరి, శివప్రసాద్, ప్రకాష్, పోచమ్మల అశ్విని, భైరం కుమార్, నాగరాజు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ...



**-మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం...**

**-ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ...**

**తంగళ్ళపల్లి జనవరి 22 (మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మైనార్టీ విద్యాలయాల ప్రవేశాల పోస్టర్‌ను గురువారం పాఠశాల ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ మజీద్ కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ మాట్లాడుతూ, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఆధునిక బోధనా పద్ధతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవలను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం మైనార్టీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను బలోపేతం చేస్తోందన్నారు.సిరిసిల్ల మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ మాట్లాడుతూ, విద్యతో పాటు ఉచిత వసతి, భోజనం, పుస్తకాలు తదితర మౌలిక సదుపాయాలు మైనార్టీ విద్యాలయాల్లో అందిస్తున్నామని చెప్పారు. అర్హత కలిగిన మైనార్టీ విద్యార్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని పూర్తిగా పఠించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యతో పాటు నైతిక విలువల పెంపకంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదర్ మసాజ్జిత్ కమిటీ సభ్యులు సంయుద్దీన్, మాజీ సదర్ ఎస్.కె. యూసఫ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో ఎగిరేది గులాబీ జెండాయే : బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్




**గజ్వేల్, జనవరి 22 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 6వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ జెండాను సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా కెసిఆర్ నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఊహించని రీతిలో అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని కొనియాడారు. గత పదేళ్లుగా మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగురుతోందని, కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే పార్టీకి శ్రీరామరక్ష అని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం హామీలకే పరిమితమైందని, ప్రజలకు ఎలాంటి వాస్తవ ప్రయోజనం చేకూరడం లేదన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని, మరోసారి గజ్వేల్ గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జయరాములు, రవీందర్ రెడ్డి, వెంకటేశం, వార్డు అధ్యక్షులు సంజయ్ కుమార్, రియాజ్, సాజిద్, దుంబాల కిషన్ రెడ్డి, గూడెం కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



**సిద్దిపేట జిల్లా, జనవరి 22, మన వార్త ప్రతినిధి**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా లోని హుస్నాబాద్ పట్టణంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ సింగ్ జాదవ్,నేతృత్వంలో ప్రవేట్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మల్లె చెట్టు చౌరస్తా నుంచి అక్కన్నపేట చౌరస్తా వరకి ర్యాలీ నిర్వహించడం జరిగింది.పాఠశాల పిల్లలు రహదారి నియమ నిబంధనలకు సంబంధించి హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ పెట్టుకోవాలని మద్యం తాగి వాహనం నడపరాదనీ , అతివేగం ప్రమాదకరమనే ప్లకార్డ్స్ పట్టుకొని రహదారి భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని నినదిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా హుస్నాబాద్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ సింగ్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ప్రతి ఒక్కరికి అర్థం అవ్వాలని ఉద్దేశంతో పాఠశాల పిల్లలతో ర్యాలీ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్, కానిస్టేబుల్ రవీందర్ , హోంగార్డ్ వెంకటేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు


# ప్రభుత్వాలు మారాయి ఇల్లంతకుంట మారలేదు..

**-మండల సమస్యలు పట్టించుకోవడంలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ ఆవేదన...**



**ఇల్లంతకుంట,జనవరి 22 (మన వార్త ప్రతినిధి);**ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అభివృద్ధిలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదని సామాజిక ఉద్యమకారుడు,ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ గురువారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ రిలే,ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టినప్పటికీ సంబంధిత ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ఇల్లంతకుంట నుంచి అనంతారం మీదుగా రహీంఖాన్‌పేట,వల్లంపట్ల,ఒగులాపూర్,వెల్జిపూర్ గ్రామాల నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారులు పూర్తిగా గుంతలమయమై ప్రజల నిత్యజీవితాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ రోడ్లపై బస్సుల్లో ప్రయాణం చేయడం ప్రమాదకరంగా మారిందని,ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పరిస్థితి ఇంత దారుణంగా ఉందంటే ఆర్టీసీ డ్రైవర్లు కూడా బస్సులు నడపడానికి భయపడే స్థితి నెలకొందన్నారు.ఎన్నికల సమయంలో అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారని,అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం మండల సమస్యలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు.ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు వారి మౌలిక సమస్యలపై స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.“ఇప్పటికైనా స్థానిక మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ తీసుకుని మండలంలోని ప్రధాన రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని,ఇల్లంతకుంటకు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని,యువత కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.’’లేనివక్షంలో ఫిబ్రవరి నెలలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు,యువకులు,విద్యార్థులు,ప్రజలందరినీ ఏకం చేసి ఇల్లంతకుంట నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం వరకు పాదయాత్రతో పాటు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# చిన్న శంకరంపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా....



**చిన్న శంకరంపేట జనవరి 22 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరం పేట మండల కేంద్రంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని, మండల కేంద్రంలోని స్ట్రీట్ లైట్లు అన్నీ కూడా చెడిపోవడంతో వాటిని మరమ్మతులు చేపట్టి తీసుకురావాలని వాటితో పాటు మరికొన్ని నూతన స్ట్రీట్ లైట్లు కూడా అమర్చి రోడ్డుపైన చీకటి లేకుండా చూడాలని ఆదేశించినట్లు తెలిపారు ఆదేశాల ప్రకారం స్ట్రీట్ లైట్లను తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే వాటిని ఏర్పాటు చేసి రోడ్డుపై వెలుగులు వెదజిల్లే విధంగా అమర్చడం జరుగుతుందని ఆయన అన్నారు, మండలం తో పాటు మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రాజు రెడ్డి తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై ప్రవీణ్ కుమార్



**ఎల్కతుర్తి జనవరి 22 మన వార్తా ప్రతినిధి** ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల పక్షాన నిలబడి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడంలో ఎల్కతుర్తి పాత్రికేయుల పాత్ర ముందు వరసలో ఉందని స్థానిక ఎస్సై ఆకిన పెల్లి ప్రవీణ్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం ఎస్ ఐ ఏ ప్రవీణ్ మాట్లాడుతూ పత్రికలు సమాజానికి ముఖ్య భూమిక పోషిస్తున్నాయని ప్రజలకు ప్రభుత్వాలకు ఒక వారతిలా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతురి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు రామోజీ సతీష్ చారి, గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షులు డా “ ఉదయ్ చందర్,ప్రచార కార్యదర్శి రాజిరెడ్డి, కోశాధికారి కందుకూరి మహేష్ చారి,కార్యవర్గ సభ్యులు బొంకూరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సోమారంపేట రోడ్డు సమస్యకు గ్రామ సర్పంచ్ పరిష్కారం..

**-బస్సులు, భారీ వాహనాలకు సౌకర్యం...**

**ఇల్లంతకుంట,జనవరి 22 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని సోమారంపేట గ్రామంలో బస్సులు,భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి భారతమ్మ, లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను జేసీబీ ద్వారా తొలగించారు.ఈ చర్య వల్ల బస్సులు,ప్రయాణికులు మరియు ఇతర భారీ వాహనాలు సులభంగా రాకపోకలు చేయగలుగుతాయి అని గ్రామ ఉపసర్పంచ్ గైని శ్రీనివాస్ తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సరైన పత్రాలతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 22 (మన వార్త ప్రతినిధి):**వ్యవసాయ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ సమయంలో పత్రాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం రాంపూర్ గ్రామంలో భూముల రీ సర్వే చేయడంపై ద్వారకాపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహశీల్దార్ జ్యోత్స్న, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిజాం పాలన సమయంలో భూములు అన్ని వారి ఆధీనంలో ఉండేవని, భూములు ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిన తర్వాత సీలింగ్, ఇనాం, లావుని పట్టాలు, 38- ఈ, పట్టా భూములు వంటి అనేక రకాలుగా విభజించి సర్వే నెంబర్, ఖాతా నెంబర్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమయంలో జరిగిన భూమార్పులకు సంబంధించి న్యాయస్థానాలలో కొన్ని కేసులు కొనసాగుతున్నాయని, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జాతీయ రహదారుల విస్తరణలో పోతున్న భూములకు పరిహారం అందించడంలో అసలు పట్టాదారులు, అనుభవదారుల విషయంలో సమస్యలు ఏర్పడి పరిహారం జారీలో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భూమి రకాల వారీగా క్రమబద్ధీకరణ చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో అందిన దరఖాస్తులలో అర్హులను రికార్డులను సరిచూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.భూ సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం రేపల్లెవాడ గ్రామంలో గల మహేశ్వరి కాటన్ మిల్లును సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేయాలని, సకాలంలో రైతుల ఖాతాలలో సంబంధిత నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. తంగళ్ళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న వంటశాల నిర్మాణ పనులు, మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఆర్ఐ రఘు



**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్, జనవరి 22:**-రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలోని కరుణాల గుట్ట, గండి చింతలు దగ్గర డంపింగ్ యార్డ్ గతంలో నిర్మాణం చేయడం జరిగిందని ప్రస్తుతం ఆ నిర్మాణం ఆక్రమణకు గురై కానరాకుంట పోయిందని, యథావిధిగా డంపింగ్ యార్డ్ కొనసాగించడానికి ఈ విషయమై మాజీ సర్పంచ్ పోతిరెడ్డి రాజయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ఇచ్చిన వినతి పత్రం పై అధికారులు స్పందించారు. వచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం మోకపైకి వచ్చి చూడగా ఆక్రమణకు గురైన భూమిని సర్వే చేయించి ఇస్తామని ఆర్ఐ రఘు, అలాగే సర్వేయర్ జిపిఓ వచ్చి చెప్పినట్లు రాజయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు రాజ్యాంగం


**-భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...**



**వేములవాడ జనవరి 22 (మన వార్త)**బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు రాజ్యాంగం చేర్చాలనే లక్ష్యంతో గత మూడు సంవత్సరాలుగా భారత రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ముద్రించిన భారత రాజ్యాంగం ముఖ్య అంశాల పుస్తకాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు భారత రాజ్యాంగ పుస్తకాలను అందించడం అభినందనీయమని అన్నారు. దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకొని, అందులో పొందుపరిచిన హక్కులు, కర్తవ్యాలను తెలుసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బహుజనసేన ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక ఆయుధమని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, కర్తవ్యాలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా బహుజనులు, అణగారిన వర్గాలు రాజ్యాంగాన్ని చదివి తమ హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడబడినప్పుడే దేశ ప్రజాస్వామ్యం బలపడుతుందని, అందుకే ఇంటింటికీ రాజ్యాంగం చేరేలా బహుజనసేన నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీకాంత్, బొడ్డు మహేందర్, సుంకరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నానా కష్టాలు...

**-ఆవిరవుతున్న ఆశలు....**
**-అధికారులు చేసిన అక్షర దోషాలు...**
**-అందుబాటులోకి రాని ఎడిట్ ఆప్షన్...**
**-కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు...**
**-సాఫ్టువేర్ అప్డేట్ కాలేదని బుకాఇంపు...**




జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి)చేతికాడికి వచ్చింది నోటికాడికి రాకపోవడం, దేవుడు వరమిస్తే పూజారి అడ్డుపడినట్టు అనే సామెతల చందనం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎదురైంది.మొదటి విడతలో మంజూరు కానీ అర్హత ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మరోఅవకాశం రావడంతో గంపెదంత ఆశతో ఎదురు చూస్తున్న రెండవ విడతలో నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు మంజూరు పత్రాలను అందజేశారు.సొంతింటి కళ నెరవేరబోతుందని,అంతులేని ఆనందం తో లబ్దిదారులు వారి స్థలంలో అంతా సదును చేసుకొని ముగ్గిపోసి ముహూర్తం చెద్దామనుకుని మున్సిపల్ అధికారులు వద్దకు వెళ్తే ఆధార్ కార్డు అప్లోడ్ చేయడానికి ప్రయత్నిస్తే తప్పులు ఉన్నాయని అప్లోడ్ అవడంలేదని చెప్తున్నారు.దీనితో లబ్ధిదారులు అయోమయంలో పడుతున్నారు. పరిష్కారం కోసం తప్పు ఒప్పులు సరిచేయడానికి ప్రభుత్వం అధికారులు అవకాశం కల్పించారు. కాని ఎడిట్ చేద్దామంటే అధికారులకు ఆప్ ఓపెన్ అవడంలేదు.దీనికి పరిష్కారం ఎలా అని లబ్దిదారులు ప్రశ్నిస్తే మా చేతిలో ఏమి లేదు అంతా హెడ్ ఆఫీస్ లో సాఫ్టువేర్ అప్లోడ్ చేయాలి రాష్ట్రం అంతటా ఇదే పరిస్థితి వుందని చెబుతున్నారని లబ్దిదారులు వాపోతున్నారు. ఒక వైపు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేలా ఉంది అని కోడు తో ఎన్నికలు ముగిసేవరకు ఆగవలసిన పరిస్థితి వస్తుందో ఏమో అని గుబులు చెందుతున్నారు.మంజూరు పత్రం అందినప్పటి నుండి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పై అధికారులకు,హెడ్ ఆఫీస్ కు మంత్రులకు, నాయకులకు తెలవడం లేదా లేక తెలిసి పూరుకుంటున్నారో అని ఆరోపిస్తున్నారు.చేతికి అందినది నోటికి అందడం లేదని,దేవుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నట్టు అనే సామెతలా తయారైంది మా పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంత్రులు,అధికారులు స్పందించి హైదారాబాద్ హెడ్ ఆఫీస్ లో సాఫ్టువేర్ అప్లోడ్ చేయించి తొందరగా సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని,నిరుపేద ముఖంలో చిరునవ్వులు చిగురించేలా చూడాలని,సొంతింటి కళ నెరవేరేలా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు:సీఐ ప్రవీణ్ కుమార్...

**సిద్దిపేట జిల్లా, జనవరి 22, మన వార్త ప్రతినిధి** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా గురువారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వాళ్ల కి పదివేల రూపాయల జరిమానా విధించడంజరుగుతుందన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు

# బడికి వచ్చేలా పాఠ్యాంశాలపై అవగాహన కలిగేలా..



**-నూతన హంగులతో ప్రీ ప్రైమరీ విద్యాలయాలు సిద్ధం...**

**బోయినపల్లి, జనవరి - 22 (మన వార్త)**బుడి బుడి అడుగుల బాలలు బడికి ఆనందంగా వచ్చేలా.. వారికి పాఠ్యాంశాలపై అవగాహన కలిగేలా తీర్చిదిద్దారు బడిని. పీఎంశ్రీలో భాగంగా సమగ్ర శిక్ష కింద జిల్లాలోని పలు విద్యాలయాల్లో ప్రీ ప్రైమరీ సెక్షన్లు మంజూరు అయ్యాయి. ఇందులో భాగంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు బోయినపల్లి మండలంలోని స్తంభంపల్లిలో ప్రీ ప్రైమరీ విద్యాలయానికి నూతన హంగులతో సిద్ధం చేశారు. ప్రాథమిక విద్య అంశాలపై అవగాహన వచ్చేలా వివిధ రంగులతో చిత్రాలు, పెయింటింగులు, ఫర్నిచర్ ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా ఆ విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. పిల్లల ఫ్రెండ్లీ చిత్రాలు, పెయింటింగ్ లు, ఫర్నిచర్ ఏర్పాటు చేయగా ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఎందరు విద్యార్థులు చదువుతున్నారు? ఏమి ఏమి నేర్పిస్తున్నారో ఆరా తీశారు. నూతనంగా అందుబాటులోకి వచ్చిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని పదమూడు మండలాల్లో ప్రీ ప్రైమరీ తరగతులు కొనసాగు తున్నాయి. అనంతరం అదే ఆవరణలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సైన్స్ కు సంబంధించిన పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వార్షిక పరీక్షలకు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని సూచించారు. ఈ స్కూల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచేలా కృషి చేయాలని టీచర్లను ఆదేశించారు.కార్యక్రమంలో డీఈఓ వినోద్ కుమార్, తహసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీఓ శ్రీధర్, డీఈఓ కార్యాలయ అధికారి శైలజ, సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను భద్రంగా బాధ్యతతో నడపాలి

**వేములవాడ, జనవరి - 22 (మన వార్త)**ప్రతి వాహనదారుడు తమ వాహనాన్ని భద్రంగా.. బాధ్యతతో నడపాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల (సడక్ సురక్ష అభియాన్) కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో గురువారం జిల్లా రవాణా శాఖా ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే హాజరై ప్రారంభించారు.



ట్రాఫిక్ సిగ్నల్ రంగులలాగా సిద్దం చేసిన బెలూన్లను, శాంతి కపోతాలను ఎగురవేసారు.హొరోడ్డు భద్రతకు సంబంధించిన స్టికర్లను వాహనాలకు అతికించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని స్పష్టం చేసారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని వివరించారు. ప్రతి వాహనదారుడు ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ట్రాక్టర్ డ్రైవర్లు జాగ్రతగా నడపాలని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ కు వచ్చే రహదారులకు మరమ్మత్తు చేయిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, హెల్మెట్ ధరించని వారికి పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా పెట్రోల్ పోయవద్దని కోరారు. శివరాత్రి సందర్భంగా ఆటో డ్రైవర్లు వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులు, భక్తులను క్షేమంగా గమ్యం చేర్చాలని సూచించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వాహనాలు అతివేగంగా నడపవద్దని, మొబైల్ చూస్తూ వాహనాలు నడపవద్దని, స్కూల్ ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులను తీసుకువెళ్ళవద్దని సూచించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు, ఆటో వారికి ఇబ్బంది అవుతుందని తెలిపారు. నో హెల్మెట్.. నో పెట్రోల్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని మొదటి గంటలో దవాఖనకు తరలించిన వారికి రహవీర్ పథకం కింద రూ.25 వేల ఆర్థిక సహాయం అందిస్తామని వెల్లడించారు.ఎస్పీ మహేష్ బీ గితే మాట్లాడారు. హై స్పీడ్,హొడ్రంక్ అండ్ డ్రైవ్ తోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో తీసుకువెళ్ళవద్దని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల, రోడ్డు ప్రమాదాల సమాచారం ఆటో డ్రైవర్లు ఇవ్వాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఎస్పీ రుత్విక్ సాయి,హొఆర్డీఓ రాధాభాయి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాకేశ్, సిరిసిల్ల,హొవేములవాడ డిపో మేనేజర్లు ప్రకాష్ రావు,హొశ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వైద్య సేవల నాణ్యత పెంచడంపై దృష్టి సారించాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**-వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ...**

**వేములవాడ, జనవరి - 22 (మన వార్త)**ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందించే వైద్య సేవల్లో నాణ్యత పెంచడంపై దృష్టి సారించి, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గురువారం వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, అత్యవసర విభాగం, డీఈఐసీ (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్)తో పాటు ఇతర విభాగాలను సందర్శించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే పేషెంట్ల సంఖ్య, అత్యవసర సేవల నిర్వహణ, ప్రసూతి విభాగంలో జరుగుతున్న డెలివరీల వివరాలపై వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ మహిళలకు మెరుగైన ప్రసూతి సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆడియోమెట్రిక్ మెషిన్ను, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో ఆర్ఎంఓ డా.రవీందర్, సివిల్ సర్జన్ డా.పెంచలయ్య తదితరులు ఉన్నారు.



# టు టౌన్ సీఐ ప్రతాప్ ఆధ్వర్యంలో అరివ్-ఆలివ్ కార్యక్రమం



**-ముఖ్య అతిధిగా పాల్గొన్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్....**

**-ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి....**

**-అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు శ్వేత మానస....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 22 (మన వార్తా ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం చుంచుపల్లి రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమం అరివ్-ఆలివ్ -2026 కార్యక్రమంలో భాగంగా జీఎం ఆఫీస్ ప్రక్కన టూ టౌన్ సిఐ ప్రతాప్ ఆధ్వర్యంలో లారీ అసోసియేషన్ వారితో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుత హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని డి.ఎస్.పి విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.ఈ సందర్భంగా డ్రైవర్ల అందరితో ప్రతిజ్ఞ చేపించినారు.ఈ కార్యక్రమంలో సిఐ ప్రతాప్ ఎస్సైలు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్వేత మానస పోలీస్ సిబ్బంది లారీ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ లారీ ఓనర్లు డ్రైవర్లు క్లీనర్లు పాల్గొన్నారు

# రిలే నిరాహార దీక్షకు సంఘీభావాల వెల్లువ



**కంటోన్మెంట్ జనవరి 22 మన వార్త:** కేంద్ర ప్రభుత్వం వెంటనే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మంగళవారం నుండి కార్ఖానాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మూడో రోజున విస్తృత సంఘీభావం లభించింది.ఈ దీక్షకు మద్దతుగా మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుగ్గులాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ (మేడ్చల్), కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేయడం అత్యవసరమని అన్నారు. ప్రజల హక్కుల కోసం ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన ఈ ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.దీక్షకు సంఘీభావం తెలిపిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారం వరకు తన పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష




**గజ్వేల్ జనవరి 22 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 06 గురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 04 గురికి 40,000/- రూపాయల జరిమానా ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష ఒక వ్యక్తికి ఒక రోజు,, మరొక వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.యం. మురళి గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

# ఇకపై ఆన్లైన్ ద్వారానే ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా




**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మన ఇసుక వాహనం పైలట్ ప్రాజెక్ట్ అమలు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 22 (మన వార్తా ప్రతినిధి )**భద్రాద్రికొత్తగూడెంతెలంగాణ రాష్ట్రంలో ఇసుక రవాణా, సరఫరా వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా, నియంత్రిత విధానంలో అమలు చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ సాండ్ మేనేజ్మెంట్ సిస్టమ్ను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలు,అవినీతి వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కొత్త విధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ విధానాన్ని ముందుగా పైలట్ ప్రాజెక్ట్గా జిల్లాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర గనులు & భూగర్భ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ టీజీఎండీసీ అధికారులు సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్లు, ఎంపిడివోలు, ఆర్డీవోలు, పంచాయతీ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ వ్యవస్థ పని విధానం, ఇసుక బుకింగ్ విధానం, రవాణా అనుమతులు, జీపీఎస్ ట్రాకింగ్, చెల్లింపుల విధానం, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇకపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా మన ఇసుక వాహనం ఆన్లైన్ సిస్టమ్ ద్వారానే జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ నిర్మాణ పనులు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సహా అన్ని అవసరాల కోసం మాన్యువల్ కూపన్లను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అనుమతి, ప్రతి రవాణా, ప్రతి లావాదేవీ పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే జరుగుతుందని, ఇందులో ఎలాంటి మానవ జోక్యం ఉండదని అన్నారు.మండలాల వారీగా ఇసుకకు ఉన్న డిమాండ్కు అనుగుణంగా తక్షణమే ఇసుక లభ్యత ఉన్న రీచ్లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గుర్తించిన రీచ్ల వివరాలు, రవాణా సామర్థ్యం, రోజువారీ సరఫరా వివరాలను సమగ్రంగా ఏడి మైన్స్ కార్యాలయానికి నివేదించాలని సూచించారు. తద్వారా ఇసుక కొరత లేకుండా ప్రజలకు సకాలంలో సరఫరా చేయవచ్చని తెలిపారు.ఈ కొత్త విధానం సమర్థవంతంగా అమలవ్వాలంటే అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తాసిల్దార్లు, ఎంపిడివోలు, ఆర్డీవోలు, పంచాయతీ సెక్రటరీలు సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారులు ఈ వ్యవస్థపై పూర్తి స్థాయిలో శిక్షణ పొందారని, ఫీల్డ్ స్థాయిలో కూడా పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలు, ధరల పెంపు వంటి అంశాలపై కఠిన నియంత్రణ చర్యలు అమల్లోకి వస్తాయని హెచ్చరించారు.ఈ ఆన్లైన్ సిస్టమ్ ద్వారా ప్రజలకు పారదర్శకంగా, వేగంగా, నమ్మకంగా, అవినీతి రహితంగా ఇసుక లభ్యత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిపారు.ఈ అవగాహన సదస్సులో ఏడీ మైనింగ్ అధికారులు, పి ఓ టీజీఎండీసీ , సీజీజీ(హైదరాబాద్) ప్రతినిధులు, మండల స్థాయి తహసిల్దార్లు (ఎమ్ ఆర్ ఓ లు), ఎంపిడివోలు (ఎంపీడీఓ లు ) తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మహిళా డిగ్రీ కళాశాలలో "అరైవ్ అలైవ్"

**-రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమశీ ముఖ్య అతిథిగా హాజరైన...**
**-సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్, ఐపిఎస్...**

**గజ్వేల్ జనవరి 22 మన వార్త ప్రతినిధి** యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యంగా గజ్వేల్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (గర్ల్స్ హబ్) లో "అరైవ్ అలైవ్" (Arrive Alive) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్, ఐపిఎస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణాపాయాల నుండి తమను తాము రక్షించుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం మరియు అతివేగాన్ని నియంత్రించుకోవడం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం మరియు రోడ్డుపై క్రమశిక్షణతో వ్యవహరించడం బాధ్యతాయుతమైన పౌరుల లక్షణమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్లు వాడకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నర్సింలు, గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ , గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, వైస్ ప్రిన్సిపాల్ కమల క్రిస్టియన, ఉమారాణి, ఎం ఎం లక్ష్మి, సుజాత, సౌజన్య, అధ్యాపక బృందం, స్థానిక పోలీస్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మిక తనిఖీ



**సిద్దిపేట జిల్లా, జనవరి 22, మన వార్త ప్రతినిధి** జగదేవ్ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. భాగరా అన్నం, ఆలుగడ్డ చిక్కుడు టమాటా మిక్స్ కూరలను తనిఖీ చేశారు. విద్యార్థులను వడ్డించే ప్రక్రియలో విద్యార్థుల అన్నం కి సరిపోయేంత కూరను పెట్టాలని వంట సిబ్బందిని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని మీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులతో పలకరిస్తూ కూరలో చిక్కుడు, ఆలు ముక్కలను పడవెయ్యవద్దని అన్ని మంచిగా నమిలి తినాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కూర్చుని తినెదగ్గరుకు వెళ్లి అన్నం కూర వడ్డించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. పిల్లలకు చదువు మధ్యాహ్న బోజన విషయం లో రాజీపడవద్దని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

# ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

**సిద్దిపేట జిల్లా, జనవరి 22, మన వార్త ప్రతినిధి** జగదేవ్ పూర్ కొండపాక మండలాల తహసిల్దార్ కార్యాలయంలో ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయా మండలాల్లో ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ మందకొడిగాసాగుతున్నందున అసహనం వ్యక్తం చేశారు. ఎలక్టోరల్ మ్యాపింగ్ 100 శాతం పూర్తి చెయ్యాలి. ఆయా వార్డుల వళ్ళు గా జీపిఓలు, సూపర్ వైజర్ లు, బిఎల్ఓ లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రోగ్రెస్ తక్కువున్నా పోలింగ్ స్టేషన్ లలో బి ఎల్ ఓ ల పనితీరును పర్యవేక్షణ తహసీల్దార్లను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో ఇంటింటి తనిఖీలు వేగవంతం చేయాలని ప్రతి రోజు చేసిన మ్యాపింగ్ వివరాలు కంప్యూటర్ లో అప్లోడ్ చేసే ప్రక్రియను పరిశీలించారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలి

**- హుజురాబాద్ ఆర్డీఓ:రమేష్ బాబు...**

**శంకరపట్నం:జనవరి22(మనవార్త ప్రతినిధి)**రెండు సంవత్సరాలకు ఒకసారి అత్యంత వైభవంగా నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు అన్నారు. గురువారం




శంకరపట్నం ఎమ్మార్వో కార్యాలయంలో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం స్థానిక అధికారులతో కలిసి గద్దెల వద్ద అమ్మ వార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ప్రాంగణంలో భక్తుల కోసం చేపడుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో మారుతీ రావు,తహసిల్దార్ సురేఖ,ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,ఎంపీఓ ప్రభాకర్,ఉప సర్పంచ్ విజయ్ కుమార్,తదితరులు ఉన్నారు.

# దొంగను పట్టుకుని రిమాండుకు తరలింపు



**జహీరాబాద్, జనవరి 22 (మన వార్త):** పలు దొంగతనాలకు పాల్పడిన దొంగను పట్టుకుని రిమాండుకు తరలించినట్లు జహీరాబాద్ డిఎస్పీ బి సైదా విలేకరుల సమావేశంలో తెలిపారు. గురువారం సాయంత్రం జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ శివలింగం, ఎస్ఐ వినయ్ కుమార్ లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి 22 గురువారం మధ్యాహ్నం సుమారు 2 గంటల 30 నిమిషముల సమయం లో జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె వినయ్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అల్గోల్ కూడలి (బైపాస్ రోడ్డు) రోడ్డు, మెహిఫిల్ హోటల్ దగ్గర పెట్రోల్డింగ్ నిర్వహించారు. ఆ సమయంలో పోలీస్ లను చూసి ఒక వ్యక్తి పారిపోతుండగా అతని పై అనుమానం వచ్చి, పట్టుకొని విచారించగా అతని పేరు మహ్మద్ ఇర్ఫాన్ అలియాస్ పఠాన్ (18) తండ్రి మహ్మద్ ఖాజ, నివాసము రామ నగర్, జహీరాబాద్ అని తెలిపాడు. తాను జహీరాబాద్ పట్టణంలో గల వివిధ కాలనీలలో ఇంటికి వేసిన తాళం ను విరగగొట్టి, ఎవరు లేని సమయములో పగటిపూట దొంగతనం చేసే అలవాటు కలదని తెలిపాడు. అతని వద్ద దొంగతనం చేసిన వివిధ కేసులలో గల మొత్తం బంగారం 7 తులాల బంగారం నగలు, పోలీస్ లు స్వాధీన పరుచుకున్నట్లు పేర్కొన్నారు. స్వాధీన పరుచుకున్న బంగారం విలువ సుమారు పదకొండు (11,00,000) లక్షల రూపాయల వరకు ఉంటుందన్నారు. దొంగతనం కు పాల్పడిన వ్యక్తికీ మద్యం, కల్లు, సిగరేటు, గుట్కా తినే అలవాటు కలదన్నారు. జల్సా లకు అలవాటు పడిన అట్టి వ్యక్తి పై చట్ట రీత్యా చర్య తీసుకొని జహీరాబాద్ పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్ కేసు నామోదు చేసి జుడిషియర్ రిమాండ్ కి పంపినారని తెలిపినారు. ఇట్టి విషయంలో జహీరాబాద్ డియస్పి సైద నాయక్, జహీరాబాద్ సర్కిల్ సిఐ శివలింగం ను, జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ ను, ఐడి సిబ్బందిని అభినందించారు.

# అభివృద్ధి మా విధానం హిందుత్వం మా నినాదం..



**జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి):** రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జరిగిన అభివృద్ధే ఎజెండాగా ప్రజల్లోకి వెళతామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నేత కనుమల్ల విజయ గణపతి గురువారం కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. విజయ గణపతి దంపతులిద్దరికీ కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు జమ్మికుంటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీ కండువా కప్పుకున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ సహా తన పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరిగిందంటే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే సాధ్యమైందని తెలిపారు. స్మార్ట్ సిటీ, అమ్రుత్ 1, 2, స్వచ్ఛ భారత్ వంటి పథకాలతోపాటు 14, 15, 16వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులతోనే కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికల్లో "అభివృద్దే మా విధానం.. హిందుత్వమే మా నినాదం" పేరుతో ప్రజల వద్దకు వెళతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో మున్సిపాలిటీలకు నయాపైసా ఇయ్యలేదని గుర్తు చేశారు. ఎన్నికలు వస్తున్నయని తెలియడంతో ఓట్ల కోసం అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పేరుతో కాంగ్రెస్ నేతలు హడావుడి చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి ఏం లాభమని, గెలిచిన తరువాత పార్టీ ఫిరాయింపులకు పాల్పడతారని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. బీజేపీని ఆశీర్వదించి కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే కేంద్రం నుండి అత్యధిక నిధులు తీసుకురావడంతోపాటు సీఎస్సార్ నిధులను సైతం తీసుకొచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ మాజీ మేయర్ డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బీజేపీ జమ్మికుంట నేతలు ఆకుల రాజేందర్, టౌన్ ప్రెసిడెంట్ కొలకాని రాజు, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహకారం..



**జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన ఆకుల రవికుమార్ (గాంధీ) ఇటీవల కాలంలో గుండె పోటు తో అకస్మాత్తుగా మరణించారు. రవికుమార్ కు ఇద్దరు కూతుర్లు భార్య ఉన్నారు. రవికుమార్ కు ఎలాంటి స్థిరాస్తులు లేవు నిరుపేద కుటుంబానికి చెందిన రవికుమార్ కుటుంబానికి ఎంతో కొంత సహకారాన్ని అందించాలన్న ఉద్దేశంతో గ్రామంలోని పెద్దలు యువకులు వారి వంతు సహాయంగా 10,8000 రూపాయలను రవికుమార్ కూతుర్లకు అందజేసి గ్రామ ఐక్యతను చాటారు. గ్రామంలో రవికుమార్ అందరితో ఐక్యమత్యంగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉండేవారని వారి మృతి పట్ల గ్రామ ప్రజలందరూ తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యారు. ఇంకా పట్టణ ప్రముఖులు ఎవరైనా ఉంటే రవికుమార్ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమములో 9వ వార్డు మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, సమ్మెట రవి, కాంశెట్టి మోహన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన కమిటీకి ఘన సన్మానం..



**జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట ఆద్తి దారుల భవనంలో నూతనంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షుడు పాకాల రవీందర్ రెడ్డి, అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మర్రి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుత్తి కుమార్, కోశాధికారిక రావికంటి సత్యనారాయణ, ముఖ్య సలహాదారునిగా కందాల తిరుపతి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఆడ్తి దారుల సంక్షేమానికి కృషి చేస్తున్నానని తెలిపారు. తనపై నమ్మకంతో నాలుగవసారి అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, వొళ్ళల బాపుశట్టి, మామిడాల మనోహర్,పోల్సాని సంపత్ రావు,జనార్దన్ రెడ్డి,రాకం రమేష్, కడారి రవి, ఎగితా అశోక్ ,మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్ ,బచ్చు వీర లింగం, ముక్క శివకుమార్, నగునూరి రవీందర్, ముక్క జితేందర్, జి రాజమౌళి,అయిత యుగేందర్, కంశెట్టి ప్రకాష్,ముక్క నారాయణ,చైర్మన్ స్వప్న సదానందం,వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్,మామిడాల మనోహర్,కడిపికొండ శ్రీనివాస రెడ్డి, దోమకుంట్ల కైలాసం, రావికంటి బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోర్ వెల్స్ యజమాని పై కేసు నమోదు..

**జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి):**ఆపరేషన్ స్మైల్ తనిఖీలో బోర్ వెల్స్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం కరీంనగర్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆపరేషన్ స్మైల్ లో భాగంగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ డెక్క చందన భర్త శేఖర్ రావు సిబ్బందితో జమ్మికుంటలో తనిఖీలు చేయగా పట్టణంలోని సిద్దేశ్వర బోర్ వెల్స్ యజమాని జనార్ధన్ యాదవ్, బెస్త రాజేష్( 17 ) బాలుడిని పనిలో పెట్టుకుని పనిచేసిస్తున్నాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

# రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ లైఫ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన తుంగతుర్తి రవి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 22, మనవార్త.** విద్యార్థి దశలోనే డ్రగ్స్ మహమ్మారికి బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్వీ ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి అన్నారు. చదువుకోవాల్సిన వయసులో విద్యార్థులు తెలిసీ, తెలియక డ్రగ్ అలవాటు చేసుకుంటున్నారని, దీంతో తల్లిదండ్రుల అశలు, ఆశయాలను దూరం చేస్తున్నారని తెలిపారు. గురువారం ఆయన సాయిప్రియ కాలనీలోని ఆర్వీ కన్‌స్ట్రక్షన్ కార్యాలయంలో రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ లైఫ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 22న ఆదివారం నారపల్లిలోని భాగ్యనగర్ నందనవనం పార్కులో 16కే, 10కే, 5కే, 3కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. అన్నింటికన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రస్తుతం అనవసరంగా ఆస్పత్రుల్లో చేరి అడ్డగోలుగా డబ్బును ఖర్చుచేయొద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సహితం డ్రగ్ మహమ్మారిని నిర్మూలించేందుకు చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శాంతివనం రన్నర్స్ నిర్వాహకులు డాక్టర్ కట్ట శేఖర్, మహేందర్ రెడ్డి, సోమశేఖర్, నర్సింహానాయక్, జర్నలిస్టులు గోడిశాల సోమయ్య, రాజపేట నవీన్ చారి, జీఎం కిషోర్, ఉదయ్, వెంకట్, శ్రీనివాస్త, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..



**ముస్తాబాద్,జనవరి 22( మన వార్త):**వార్షిక తనిఖీల్లో బాగంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి,విలేజ్ పోలీస్ అధికారి వ్యవస్థ పకడ్బందీగా అమలు చేస్తూ సమాచార వ్యవస్థ పటిష్టం చేయాలి,ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై దృష్టి సారించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి,గంజాయి లాంటి అసాంఘిక కార్యకలాపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ మొగిలి,ఎస్.ఐ గణేష్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభాస్ స్పీడ్‌కు బ్రేకుల్లేవు..




**హైదరాబాద్** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం కెరీర్‌లో అత్యంత వేగంగా దూసుకెళ్తున్న దశలో ఉన్నారు. ఒకదానికొకటి మించిన భారీ ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతున్న ఆయన, సంక్రాంతి కానుకగా విడుదలైన తాజా చిత్రంతో మళ్లీ థియేటర్లలో సందడి చేశారు. ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద ప్రభాస్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. కథ, జానర్ ఎలా ఉన్నా ప్రభాస్ పేరు ఉంటే ఓపెనింగ్స్ ఖాయం అనే విషయం మరోసారి రుజువైంది. ఇదే ఊపుతో ఆయన రాబోయే చిత్రాలు మరింత భారీ రికార్డులు సృష్టిస్తాయన్న అంచనాలు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అభిమానుల దృష్టి మొత్తం సలార్ రెండో భాగంపైనే నిలిచింది. మొదటి భాగం భారీ ఓపెనింగ్స్‌తో పాటు దేశవ్యాప్తంగా అద్భుతమైన వసూళ్లు సాధించి ప్రభాస్ మాస్ ఇమేజ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. దేవ పాత్రలో ఆయన చూపించిన ఇంటెన్సిటీ, యాక్షన్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. దీంతో కథకు కొనసాగింపుగా రాబోతున్న రెండో భాగంపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. తాజాగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 25న ఏదైనా ప్రత్యేక అప్‌డేట్ లేదా చిన్న గ్లింప్స్ విడుదలయ్యే అవకాశం ఉందన్న ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అధికారిక ప్రకటన ఇంకా రాకపోయినా ఈ వార్తలు అభిమానుల్లో ఉత్కంఠను పెంచుతున్నాయి. మరోవైపు చిత్ర బృందం ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో టీజర్ విడుదలపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ ఆ రోజున చిన్న అప్‌డేట్ వచ్చినా సరే అది నెట్టింట పెద్ద ఎత్తున ట్రెండ్ అవుతుందని అభిమానులు భావిస్తున్నారు. కథ పరంగా రెండో భాగంలో ఖాన్సార్ సింహాసనం కోసం జరిగే రక్తపాత పోరాటమే ప్రధాన ఆకర్షణగా ఉండనుందని సమాచారం. మొదటి భాగంలో స్నేహబంధంతో కనిపించిన దేవ మరియు వరదరాజ మన్నార్ పాత్రలు రెండో భాగంలో శత్రుత్వంగా ఎలా మారతాయన్నది కీలకంగా మారనుంది. దేవ శౌర్యాంగ వంశానికి చెందినవాడన్న మలుపుతో ముగిసిన కథ, రెండో భాగంలో భారీ యాక్షన్ ఘట్టాలకు దారి తీస్తుందని టాక్ వినిపిస్తోంది. దర్శకుడు ఈ సీక్వెల్‌ను మొదటి భాగాన్ని మించే స్థాయిలో మరింత గ్రాండ్‌గా తెరకెక్కించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రం షూటింగ్ 2026 మధ్యలో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# 'మన శంకరవరప్రసాద్ గారు' విజయంపై పవన్ కళ్యాణ్ స్పందన..



**హైదరాబాద్** మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ కలయికలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద ఊహించని స్థాయిలో ప్రభంజనం సృష్టిస్తోంది. థియేటర్లన్నీ హౌస్ ఫుల్ బోర్డులతో నడుస్తుండటంతో మెగా కుటుంబం నుంచి వస్తున్న స్పందనలపై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ సినిమాపై ఏమన్నారన్న అంశం అభిమానుల్లో ఉత్కంఠగా మారింది. ఈ నేపథ్యంలో నిర్మాత సుస్మిత కొణిదెల ఓ ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ స్పందనను వెల్లడించారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి బాధ్యతల్లో పూర్తిగా బిజీగా ఉండటంతో ఆయన ఇంకా సినిమా చూడలేదని తెలిపారు. అయితే సినిమా చూడకపోయినా బాక్సాఫీస్‌లో వస్తున్న అద్భుత స్పందన గురించి పవన్ కళ్యాణ్‌కు నిరంతరం సమాచారం అందుతూనే ఉందని చెప్పారు. సినిమా ఘన విజయం సాధించడంపై ఆయన ఎంతో ఆనందం వ్యక్తం చేశారని, వ్యక్తిగతంగా సుస్మితకు సందేశం పంపించి సినిమా ఘన విజయం సాధించడం సంతోషంగా ఉందని శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు. ప్రస్తుతం పనుల ఒత్తిడి వల్ల సమయం కుదరడం లేదని, కానీ అవకాశం దొరికిన వెంటనే తప్పకుండా సినిమా చూస్తానని పవన్ మాటిచ్చినట్లు తెలిపారు. ఈ సందేశం చిత్ర బృందానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని సుస్మిత పేర్కొన్నారు. మెగా కుటుంబంలో అందరూ పవన్ కళ్యాణ్ ఎప్పుడు సినిమా చూస్తారో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని ఆమె సరదాగా తెలిపారు. చిరంజీవిని మళ్లీ వెండి తెరపై చూడటం పవన్‌కు వ్యక్తిగతంగా ఎంతో ఇష్టమైన విషయం కావడంతో, ఆయన సినిమా చూసిన తర్వాత ఇచ్చే అభిప్రాయం చిత్ర బృందానికి పెద్ద ప్రశంసగా భావిస్తున్నారని అభిమానులు చెబుతున్నారు. అన్నయ్య సినిమా విజయం సాధిస్తే పవన్ కళ్యాణ్ ఎప్పుడూ హృదయపూర్వకంగా ఆనందం వ్యక్తం చేస్తారని తెలిసిందే. ఒకవైపు రాజకీయ బాధ్యతలు, మరోవైపు సినిమా అప్‌డేట్స్‌తో పవర్ స్టార్ పేరు ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంది.

# వివాదాస్పదంగా ప్రోమో వీడియో..



**ముంబై** పాకిస్థాన్ క్రికెట్ బోర్డు విడుదల చేసిన ఓ ప్రోమో వీడియో ఇప్పుడు పెద్ద వివాదంగా మారింది. ప్రపంచకప్ సన్నాహాల్లో భాగంగా ఆస్ట్రేలియా జట్టు పాకిస్థాన్‌లో పర్యటించనున్న నేపథ్యంలో మూడు టీ 20 మ్యాచ్‌లను ప్రచారం చేసేందుకు ఈ వీడియో రూపొందించారు. అయితే వీడియోలోని చివరి సన్నివేశాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీడియోలో ఒక ఆస్ట్రేలియా అభిమాని పాకిస్థాన్‌కు వచ్చి మ్యాచ్ చూడటానికి కారులో ప్రయాణిస్తాడు. కారు దిగిన తర్వాత డ్రైవర్‌కు చేయి కలపకుండా ముందుకు వెళ్లిపోతాడు. అప్పుడు డ్రైవర్ "చేయి కలపడం మరిచిపోయావా, బహుశా అది పొరుగుదేశంలోనే మిగిలిపోయినట్టుంది" అని వ్యాఖ్యానిస్తాడు. ఆ వెంటనే పాక్ ఆటగాడు అతిథి సత్కారం గురించి మాట్లాడటం చూపించారు. ఈ సన్నివేశాలు భారత్‌ను ఉద్దేశించి వ్యంగ్యంగా ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల జరిగిన మ్యాచ్‌లలో భారత్, పాకిస్థాన్ ఆటగాళ్లు పరస్పరం చేయి కలపని ఘటనలు పెద్ద చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. పెహల్గామ్ ఘటన తర్వాత ఇరు దేశాల మధ్య జరిగిన మ్యాచ్‌లలో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. ఆసియా కప్ టోర్నీలో భారత కెప్టెన్ ప్రత్యర్థి ఆటగాడికి చేయి కలపకపోవడం మరింత వివాదానికి కారణమైంది. దాదాపు మూడు సందర్భాల్లో ఇలాంటి పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు విడుదలైన ప్రోమో వీడియో పాత వివాదాలను మళ్లీ రెచ్చగొట్టేలా ఉందని నెటిజన్లు మండిపడుతున్నారు. ఆస్ట్రేలియాతో సిరీస్ ఉన్న వేళ ఈ తరహా వీడియో విడుదల చేయడం అనవసర ఉద్రిక్తతలకు దారి తీస్తుందని అభిప్రాయపడుతున్నారు. సోషల్ మీడియాలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# చరిత్రే తలవంచింది 500 విజయాలతో పీవీ సింధు సరికొత్త రికార్డు!!



**హైదరాబాద్** భారత బ్యాడ్మింటన్ స్టార్ పూసర్ల వెంకట సింధు మరో అద్భుత ఘనతను తన ఖాతాలో వేసుకుంది. కెరీర్‌లో 500 మ్యాచ్‌ల్లో విజయం సాధించి, ఈ ఘనత అందుకున్న తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించింది. అంతేకాదు ప్రపంచ స్థాయిలో ఈ మైలురాయిని చేరుకున్న ఆరో మహిళా షట్లర్‌గా నిలిచింది. తాజాగా జరిగిన ఇండోనేషియా మాస్టర్స్ టోర్నీలో ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో డెన్మార్క్‌కు చెందిన ప్రత్యర్థిని 21-19, 21-18 తేడాతో ఓడించి ఈ అరుదైన రికార్డును అందుకుంది. సుమారు 43 నిమిషాల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో సింధు అద్భుత ఆటతీరుతో అభిమానులను మంత్రముగ్ధులను చేసింది. ఈ విజయంతో క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. క్వార్టర్ ఫైనల్‌లో చైనాకు చెందిన ప్రపంచ నాలుగో ర్యాంకు షట్లర్‌తో సింధు తలపడనుంది. ఇప్పటివరకు వీరిద్దరి మధ్య 13 సార్లు పోటీ జరగగా, ప్రత్యర్థి 7 సార్లు, సింధు 6 సార్లు విజయం సాధించింది. చివరిసారిగా 2019లో సింధు ఆమెను ఓడించింది. ఇప్పుడు మరోసారి గెలిచి తన రికార్డును మరింత బలపర్చాలని సింధు పట్టుదలగా ఉంది. ఇదే టోర్నీలో భారత ఆటగాడు లక్ష్య సేన్ కూడా క్వార్టర్ ఫైనల్‌కు చేరి దేశానికి గర్వకారణంగా నిలిచాడు. వరుస విజయాలతో భారత బ్యాడ్మింటన్ శక్తిని ప్రపంచానికి చాటుతున్న సింధుపై అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com